జగిత్యాల రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

పాడి పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

- జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత
- పలు గ్రామాల్లో ప్రత్యేక పశువైద్య శిబిరాలు

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 4: పాడి పరిశ్రమ ఆవశ్యకత రైతుల ఆర్థిక అభివృద్ధిలో ముఖ్య భూమికను పోషిస్తుందని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. ఆదివారం మోరపెల్లి, తక్కళ్లపల్లి, హబ్సీపూర్ గ్రామాల్లో పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం, పశువైద్య కళాశాల కోరుట్ల, పశువైద్య, పశుసంవర్ధక శాఖ జిల్లా ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా ప్రత్యేక పశు వైద్యాశిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత హాజరై మాట్లాడారు. రైతులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పశువులకు వైద్యులు పలు రకాల పరీక్షలు చేశారు. కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ భూమారెడ్డి, మాజీ సర్పంచ్ సత్తమ్మ, మండల పశువైద్యాధికారి డాక్టర్ నరేశ్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ డాక్టర్లు మనీష, హిమజ, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారులు, పాలకేంద్రం అధ్యక్షులు, డైరెక్టర్లు, పశువైద్య సిబ్బంది, సహాయకులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ హితమే పోలీస్ ప్రెస్ లక్ష్యం

ట్రోఫీలతో పోలీస్, ప్రెస్ జట్లు

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్
- పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 4: పోలీస్, మీడియా విభాగం సమాజ హితమే లక్ష్యంగా పనిచేస్తాయని, ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ పోలీసు, ప్రెస్ మధ్య స్నేహబంధాన్ని పెంపొందిస్తుందని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. జగిత్యాల పోలీస్, జగిత్యాల టౌన్ ప్రెస్ జట్ల మధ్య పట్టణంలోని గీతా విద్యాలయం మైదానంలో ఆదివారం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో పోలీస్ జట్టు విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం ఇరు జట్లకు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ట్రోఫీ, మెమెంటోలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నిత్యం విధుల్లో నిమగ్నమయ్యే పోలీసు, పాత్రికేయులకు క్రీడా పోటీలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని అన్నారు. ఇరు క్రికెట్ జట్ల ప్రేయర్లను ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు. పోలీస్ జట్టుకు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, ప్రెస్ జట్టుకు నమస్తే తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ కొత్తూరి మహేశ్ సారథ్యం వహించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు, భీంరావు, డీఎస్పీలు రవీంద్రకుమార్, వెంకటస్వామి, సీఐలు నటేశ్, ఆరిఫ్ అలీ ఖాన్, లక్ష్మీనారాయణ, ప్రవీణ్‌కుమార్, ఆర్ ఐ జానీమియా, పాత్రికేయులు కే మహేశ్‌కుమార్, చీటి శ్రీనివాసరావు, మల్లారెడ్డి, పాత్రికేయులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

యువకుల రక్తదానం

మేడిపల్లి, ఫిబ్రవరి 4: వెంకట్రావుపేట గ్రామానికి చెందిన అడ్లగట్ట రాజేశ్వరి చికిత్స కోసం ఓ హాస్పిటల్‌లో చేరింది. డాక్టర్ పరీక్షించి చికిత్స సమయంలో ఏ పాజిటివ్ రక్తం అవసరమని కుటుంబసభ్యులకు తెలిపారు. స్పందించిన అదే గ్రామానికి చెందిన ఎర్ర విజయ్, భూరం అరుణ్‌కుమార్ ఆదివారం హాస్పిటల్‌కు వెళ్లి రాజేశ్వరికి రక్తదానం చేసి ఆదుకున్నారు. ఎర్ర విజయ్, భూరం అరుణ్ కుమార్‌ను ప్రజాప్రతినిధులు, మిత్రులు, డాక్టర్లు, కుటుంబ సభ్యులు అభినందించారు.

బైపాస్‌కు అడ్డంకులు!

- పరిహారం చెల్లింపుపై సందేహాలు
- భూములిచ్చేందుకు నిర్వాసితుల అభ్యంతరం

మెట్‌పల్లి : సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు (ఫైల్)

మెట్‌పల్లి, ఫిబ్రవరి 4 : 63వ జాతీయ రహదారికి సంబంధించి బై పాస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణకు అడ్డంకులు తొలగడం లేదు. పరిస్థితి ఒకడుగు ముందుకు, రెండడుగులు వెనక్కి అన్నట్లుగా తయారైంది. మెట్‌పల్లి మండల మేడిపల్లి, బండలింగాపూర్, వెల్లుల్ల, చౌలమద్ది గ్రామాల శివారు మీదుగా బైపాస్ రహదారికి అలైన్‌మెంట్‌ను ప్రతిపాదించారు. కొద్ది రోజులుగా అలైన్‌మెంట్ ప్రకారం భూ సేకరణ సర్వే పనులు కొనసాగుతున్నాయి. అయితే మేడిపల్లి, బండలింగాపూర్, వెల్లుల్ల, చౌలమద్ది గ్రామాల శివారులోకి వచ్చే సరికి భూ నిర్వాసితులైన రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సర్వే పనులను అడ్డుకుంటున్నారు. విలువైన తమ భూములను ఇచ్చేందుకు ఎక్కువ విస్తీర్ణంలో భూములు కోల్పోయే రైతులు అయిష్టత చూపుతున్నారు. మెట్‌పల్లి పట్టణానికి ఆయా గ్రామాలు సమీపంలో ఉండడం వల్ల రూ.లక్షల్లో ధర పలుకుతుంది. నీటి సమస్య లేకుండా రెండు సీజన్లలో పచ్చని పంట పొలాలతో ఆ భూములు కళకళలాడుతాయి. మేడిపల్లి శివారులో ప్రారంభమై బండలింగాపూర్, వెల్లుల్ల, చౌలమద్ది, పెద్దాపూర్ శివారు దాకా బైపాస్ రహదారికి దాదాపు 14 కిలోమీటర్ల పొడవునా సుమారు 57 హెక్టార్ల భూ సేకరణ అవసరం కానున్నది. ఎక్కువ, తక్కువ విస్తీర్ణంతో భూములు కోల్పే రైతులు సుమారు 500 మందికి పైగా ఉంటారు. రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ ఆధారంగా నిర్ణీతశాతం హెచ్చుతో పరిహారం చెల్లిస్తారనే ప్రచారం జరుగుతుండడంతో భూ నిర్వాసితుల్లో ఆందోళన మొదలైంది. ఇది ఏ మాత్రం నచ్చని భూ నిర్వాసితులు బైపాస్ రహదారికి భూములు ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు. ఇప్పటికే భూములు కోల్పోతున్న రైతులు ఆందోళన బాట పట్టారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఇప్పటికే రెండు మార్లు ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మేడిపల్లికి చెందిన పలువురు భూ నిర్వాసితులు కొద్ది రోజులు నిరాహార దీక్ష కూడా చేపట్టి సర్వేను అడ్డుకున్నారు. మరోవైపు కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు ఇప్పటికే పలుమార్లు భూ నిర్వాసితులతో చర్చించారు. కానీ వారి నుంచి సానుకూల స్పందన రావడం లేదని తెలుస్తోంది. ఏ మాత్రం వెనక్కి తగ్గని నిర్వాసితులు తమ గోడును ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించి మార్కెట్ విలువకు బదులుగా బహిరంగంగా మార్కెట్‌లో పలుకుతున్న ధరను పరిగణలోకి తీసుకుని పరిహారం చెల్లించాలని, పంటలు పండించుకుని జీవనం సాగించే తమకు భూమియే తమకు జీవనాధారమని, అదే విలువైన భూమిని ప్రత్యామ్నాయంగా మరో చోట కేటాయించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, లేని పక్షంలో బైపాస్ రోడ్డుకు సంబంధించి అలైన్‌మెంట్‌ను మార్చాలనే డిమాండ్ భూ నిర్వాసితుల నుంచి బలంగా వినిపిస్తోంది. జాతీయ రహదారుల అంశం కేంద్ర ప్రభుత్వం పరిధిలోనిది. ఇంత జరగుతున్నా, స్వయంగా వెళ్లి వినతి పత్రం అందించిన స్థానిక పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ఇప్పటి వరకు కనీసం స్పందించక పోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

విద్యార్థుల విజ్ఞాన యాత్ర

పెగడపల్లి : యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వద్ద జడ్పీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

పెగడపల్లి, ఫిబ్రవరి 4: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆదివారం విజ్ఞాన, విహార యాత్రకు వెళ్లారు. హెచ్ఎం లలిత, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 55 మంది విద్యార్థులు యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామివారిని దర్శనం చేసుకుని, సురేంద్రపురి, సిద్దిపేటలోని కోమటి చెరువును సందర్శించారు.

నేడు బీర్‌పూర్‌లో జాతర టెండర్లు

సారంగాపూర్, ఫిబ్రవరి 4: బీర్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి ఆలయ ఆవరణలో సోమవారం జాతర టెండర్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 2 వ తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో కొబ్బరి కాయలు, బెల్లం, పూజా సామగ్రి, లడ్డూ పులిహోర, గండదీపం, పట్టెనామాలు, కోరమీసాలు, కొబ్బరి ముక్కలు పొగుచేసుకునే హక్కు, తలనీలాలు, వివిధ దుకాణాలు నిర్వహించుకునేందుకు టెండర్లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు టెండర్లలో పాల్గొనాలని కోరారు.

సామాజిక సేవే లక్ష్యం

మెట్‌పల్లి, ఫిబ్రవరి 4: సామాజిక సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ పనిచేస్తుందని లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ శివ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణ శివారులోని వై కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో రీజినల్ స్థాయి లయన్స్ క్లబ్ సభ్యుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. లయన్స్ క్లబ్ 150 దేశాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మెట్‌పల్లి లయన్స్ క్లబ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. సమావేశంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు వడ్డెపల్లి శ్రీనివాస్, ప్రమోద్‌కుమార్, శివప్రసాద్, నారాయణరెడ్డి, కోదండరామ్, నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు, గంగు మురళి, దొంతుల ఆంజనేయులు, ఇల్లెందుల శ్రీధర్, నర్సింహులు, చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, గడ్డం శంకర్‌రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, కోట గంగజీవన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో భక్తుల రద్దీ

స్వామివారి దర్శనంకోసం క్యూలో భక్తులు

ధర్మపురి, ఫిబ్రవరి 4: ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామివారి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొన్నది. ఆదివారం సెలవు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి చేరుకున్న భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. అనంతరం లక్ష్మీనర్సింహస్వామివారి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో భక్తులు స్వామివార్లను దర్శించుకొని పట్టెనామాలు, కోరమీసాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

దమ్మన్నపేటలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్‌రెడ్డిని పరామర్శిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

విప్ ఆది శ్రీనివాస్ పరామర్శ

మేడిపల్లి, ఫిబ్రవరి 4: దమ్మన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఏనుగు రమేశ్‌రెడ్డి తల్లి మల్లవ్వ అనారోగ్యంతో శనివారం మృతిచెందింది. ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మల్లవ్వ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏనుగు రమేశ్‌రెడ్డిని పరామర్శించి మృతికి గల కారణాలు తెలుసుకొని తన ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు పరామర్శించారు. ఆయన వెంట భీమారం మండలాధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రవీందర్‌రావు, మాజీ జడ్పీటీసీ కుందారపు జలంధర్, మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, మాజీ సర్పంచులు కాచర్ల సురేశ్, కాటిపెల్లి జగన్‌రెడ్డి, దుంపేట లక్ష్మీనర్సయ్య, ఆదె లక్ష్మీరాజం, తోకల నర్సయ్య, ఉరుమడ్ల నర్సయ్య, గౌరి దశరథం, నాయకులు ఎస్ఎన్‌రెడ్డి, కుందారపు రవీందర్, దాసరి శంకర్, చేపూరి నాగరాజు, బక్కూరి నరేశ్, శ్రీపతి దామోదర్, మార్గం నర్సారెడ్డి, పుప్పాల కొమురయ్య, సాయిని గంగారెడ్డి, ఉరుమడ్ల లక్ష్మణ్ ఉన్నారు.

ఆనంద్ భవన్ సీజ్

హోటల్ ఆనందభవన్

జగిత్యాల, ఫిబ్రవరి 4: జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ఎదుట గల టౌన్ హాల్ (కళా భవన్)లో ఒప్పంద నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆనంద్ భవన్ హోటల్‌ను ఆదివారం తెల్లవారు జామున మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తెల్లవారుజామున 5 గంటలకు మున్సిపల్ అధికారులు టౌన్ హాల్‌కు చేరుకొని అందులో పని చేస్తున్న సిబ్బందిని బయటకు పంపి సీజ్ చేసినట్లు సమాచారం. నిబంధనలు విరుద్ధంగా టెండర్ దక్కించుకున్న నాటి నుంచే నిర్వాహకులు అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే ఆనంద్ భవన్ హోటల్‌ను సీజ్ చేయడం జగిత్యాలలో చర్చనీయాంశంగా మారింది.

అంత్యక్రియలకు వెళ్లొస్తూ..

- రెండు బైక్‌లు ఢీకొని ఒకరి మృతి
- డబ్బా శివారులో ఘటన

రవికాంత్‌రెడ్డి (ఫైల్)

కోరుట్ల, ఫిబ్రవరి 4: ఇద్దరూ ఒకే వ్యక్తి అంత్యక్రియలు వెళ్లి బైక్‌పై వేర్వురు మార్గాల్లో తిరిగొస్తూ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందిన ఘటన జగిత్యాల జిల్లా డబ్బా శివారులో ఆదివారం జరిగింది. ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేటకు చెందిన ఎల్లాల రవికాంత్‌రెడ్డి (45) ఆదివారం డబ్బా గ్రామంలో తెలిసిన వ్యక్తి చనిపోవడంతో బైక్‌పై వెళ్లాడు. అంత్యక్రియలు పూర్తయిన తర్వాత గ్రామానికి తిరిగి వస్తున్నాడు. అయితే డబ్బా గ్రామానికి చెందిన గరికే ప్రసాద్ (50) సైతం అదే అంత్యక్రియలకు వెళ్లి బైక్‌పై చింతల చెరువు నుంచి తన ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో గ్రామ శివారులో ఈ రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు చికిత్స కోసం మెట్‌పల్లి పట్టణంలో ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఆర్మూర్ తరలిస్తుండగా మార్గం మధ్యలో ఎల్లాల రవికాంత్ మృతి చెందాడు. రవికాంత్‌కు భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. అతని భార్య రాజకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ప్రసాద్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కాలువకు రూ.15 లక్షలు మంజూరు

సారంగాపూర్, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాల్వ నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు కాగా ఆదివారం ఇంజినీరింగ్ అధికారులు కాల్వ ఏర్పాటుకు కొలతలు తీసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొండ్ర రాంచందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, నాయకులు రాజు, లక్ష్మారెడ్డి, శేఖర్, రాజయ్య, ఉదయ్, సోలోమన్, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను ప్రజలకు అందిస్తాం

మల్లాపూర్, ఫిబ్రవరి 4: ఆరు గ్యారంటీలను ప్రజలకు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం రేగుంట, సిరిపూర్, మల్లాపూర్ గ్రామాల్లో రూ. 24 లక్షలతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులను భూమి పూజ చేశారు. అలాగే సంగెం–శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన టీజేఎస్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్క కమలాకర్ నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక్కడ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి కరం, ఎలాల జలపతిరెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, మర్రిపల్లి మల్లయ్య, కోటగిరి ఆనంద్‌గౌడ్, నల్ల బాపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 4: మున్నూరు కాపుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం సెక్రటరీ జనరల్ హరి అశోక్‌కుమార్, యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరె దశరథం, ప్రధాన కార్యదర్శి మహేందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం హరి నర్సయ్య, నారాయణ పటేండ్ల స్మారక భవన్‌లో జిల్లా సంఘ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక రమేశ్, నాయకులు బండారి విజయ్, క్యాస రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.

ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా బోయినపల్లి శ్రీధర్‌రావు

ఎన్నికైన కార్యవర్గం

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 4: తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల యాజమాన్య సంఘం జిల్లా సమావేశం ఆదివారం కొండగట్టు బృందావనం గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య సలహాదారు శేఖర్‌రావు అధ్యక్షతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బోయినపల్లి శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా బీ మహదేవ్, కోశాధికారిగా కృష్ణప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షుడిగా బోగ రవి ప్రసాద్, జిల్లా ముఖ్య సలహాదారుగా దినేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌గా ఆనంద్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా ముత్య రాజిరెడ్డి, కే మహేందర్, సీహెచ్ శ్రీధర్‌ను ఎన్నుకున్నారు. అలాగే జిల్లా సహాయ కార్యదర్శులుగా గోపి, శంకర్‌శర్మ, దయానంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంగాధర్, మల్లేశం, శ్రీనివాస్, స్పోక్స్‌పర్సన్‌గా ఉమాకాంత్, స్పోర్ట్స్ సెక్రటరీగా ఎంఏ బారీ, ఎగ్జామినేషన్ సెక్రటరీగా అశోక్, కల్చరల్ సెక్రటరీగా గంగాధర్‌తో పాటు సభ్యులుగా బీ నారాయణ, ఎన్ రాజు, ఏ దయానంద్, ఆర్ శ్రీనివాస్, ఎన్ రమేశ్, ఈ గంగాధర్, ఎం శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా రవీంద్రరావు, రాబర్ట్, మహేశ్ వ్యవహరించారు.

నూతన నియామకం

జగిత్యాల, ఫిబ్రవరి 4: పద్మశాలీ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు స్థానిక భక్త మార్కండేయ మందిరంలో ఆదివారం జడ్పీ సీఈవో రఘువరణ్ సమక్షంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా కొక్కుల రాజేశ్, అసోసియేట్ అధ్యక్షుడిగా చాప కిశోర్, గౌరవ అధ్యక్షుడిగా ఏవీఎన్ రాజు, ప్రధాన కార్యదర్శిగా దండ గోవర్ధన్, ఆర్థిక కార్యదర్శిగా మచ్చ శంకర్, ఉపాధ్యక్షులుగా పల్లె ధనుంజయ్, బోగ శివప్రసాద్, వీరబత్తిని రాజశేఖర్, మానాల రాజారం, శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహిళా ఉపాధ్యక్షురాలుగా డాక్టర్ మోర రోజ, అనుమల లతా దేవి, బొద్దున సునీత, అసోసియేట్ సెక్రటరీగా రుద్ర మాణిక్యం, కస్తూరి శ్రీధర్, గుర్రం శ్రీనివాస్, బండి శంకర్, గాజుల మహేందర్, వీరబత్తిని రాజగోపాల్, ఆసం శ్రీనివాస్, పబ్లిసిటీ సెక్రటరీగా చిప్ప సత్యనారాయణ, మహిళా సహాయ కార్యదర్శిగా బుధారపు కరుణ, చెట్పల్లి స్వప్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గూడూరు శ్రావణ్, చెన్న కరుణాకర్, అంకం దేవేందర్, మచ్చ రాజశేఖర్, కల్చరల్ సెక్రటరీగా మచ్చ శ్రీనివాస్, లీగల్ సెల్ కన్వీనర్‌గా సిరిపురపు మహేందర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బోగ శశిధర్, కట్ల జలపతి, దండె శ్రీనివాస్, చెట్పల్లి రమాదేవి, కొక్కుల రామచంద్రం, గౌరవ సలహాదారులుగా అలిశెట్టి ఈశ్వర య్య, అంకార రఘుపతి, డాక్టర్ మోర సుమన్, డాక్టర్ వాసాల రామకృష్ణ, తన్నీరు సురేశ్ మార్గం, రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

టీఎస్‌యూటీఎఫ్ కమిటీ

కోరుట్ల, ఫిబ్రవరి 4: కోరుట్ల పట్టణం ఆదర్శనగర్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఎన్నికల అధికారి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో టీఎస్ యూటీఎఫ్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా వెల్మల రాజేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మాసం చిరంజీవి, ఉపాధ్యక్షులుగా కొండపాక స్వర్ణలత, దేశవేని లక్ష్మణ్, కోశాధికారిగా శ్యామకూర శ్రీనివాస్, కార్యదర్శులుగా ఒజ్జ శ్రీనివాస్, రాజేశ్, యామ శేఖర్‌బాబు, స్వరూపారాణిని ఎన్నుకున్నారు.

ముమ్మరంగా రాజగోపురం నిర్మాణ పనులు

రూ.50 లక్షల నిధులతో నిర్మాణం

పెగడపల్లి, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో నిర్మిస్తున్న రాజగోపురం (గాలిగోపురం) నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రాజగోపురం నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూ రు చేసి పనులు ప్రారంభించారు. మూడు నెలలుగా ముమ్మరంగా సాగుతున్నాయి. రాజగోపురం నిర్మాణంతో రాజన్న ఆలయం కొత్త శోభను సంతరించుకొంటుండగా, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శివరాత్రి పర్వదినం వరకు రాజగోపురం నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఆలయ కమి టీ అధ్యక్ష, కార్యదర్శులు గంగరెడ్డి, పోచయ్య, ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

కోర్టు కానిస్టేబుల్ సస్పెన్షన్

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 4: రాయికల్ పోలీస్ స్టేషన్‌లో కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహేందర్‌ను ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సస్పెండ్ చేశారు. కోర్టులో ఓ కేసు విషయమై తరచూ డబ్బులు అడుగుతూ వేధింపులకు గురి చేస్తున్నాడని అల్లీపూర్ గ్రామానికి చెందిన రమేశ్ ఎస్పీకి ఫిర్యాదు చేయడమే కాకుండా వేధింపులకు సంబంధించిన రుజువులను సైతం ఎస్పీకి చూపించడంతో కానిస్టేబుల్ మహేందర్‌ను సస్పెండ్ చేశారు.

వాల్మీకి ఆవాసాన్ని సందర్శించిన ఎస్పీ

వాల్మీకి ఆవాస విద్యార్థులతో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 4: జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆవాస సేవా భారతి బాలల సంరక్షణ వసతి గృహాన్ని ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు ఏర్పరచుకుంటే జీవితం సాఫీగా సాగుతుందన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే పట్టుదల, కృషితో పాటు కఠోర సాధన అవసరమన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ డ్రైవర్ నాగన్న